# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



ప్రవచిస్తున్న శ్రీవిరజానంద తీర్థస్వామి

కథలాపూర్, అక్టోబర్ 1: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీసత్యానందాశ్రమ పడిగెల పీఠాధిపతి శ్రీవిరజానంద తీర్థ స్వామి పేర్కొన్నారు. ఆదివారం చింతకుంట గ్రామంలోని భగవాన్ శ్రీ సత్యానంద మహర్షి 468వ సంచార సత్సంగ సమావేశం శ్రీజగదాంబ సమేత శ్రీతారకేశ్వరస్వామి దేవాలయంలో భగవాన్ శ్రీ సత్యానంద మహర్షి భక్త మండలి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామిజీలు భక్తులనుద్దేశించి ప్రవచించారు. రోజూవారీ జీవితంలో దేవుడిని పూజించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అంతకుముందు గురుపూజ, ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. కార్యక్రమంలో కోరుట్ల శ్రీమాత హరిప్రియ, అధ్యక్షుడు కొండ గంగాధర్, కార్యదర్శి రంగు గంగారాం, దండవేని ప్రతాప్, సంక గౌతమ్, వ్యాసమహర్షి, శ్రీహరి, శ్రీనివాస్, సంగీత, లలిత, సులోచన, విజయ, లహరి పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే దోహదం



కరాటే కోచ్‌లను సన్మానిస్తున్న ఎస్ఐ శ్యామ్‌రాజ్

మెట్‌పల్లి, అక్టోబర్ 1 : ఆత్మరక్షణ కోసం కరాటే దోహదపడుతుందని మెట్‌పల్లి ఎస్ఐ శ్యామ్‌రాజ్ అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్, సిద్దిపేట ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన 37వ జాతీయ స్థాయి షాటోకాన్ కరాటే టీహెచ్‌ఆర్‌కప్-2023 పోటీల్లో ప్రతిభ చూపిన పట్టణానికి చెందిన 28 మంది విద్యార్థులతో ఆదివారం కరాటే శిక్షకులు మెట్‌పల్లి ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థి దశలోనే కరాటేలో రాణిస్తున్న విద్యార్థులను ఎస్ఐ అభినందించారు. శిక్షకులు, కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, వంశీ, పవన్ కల్యాణ్, నవీన్‌ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ఆల్‌రౌండర్ గంగాధర్, సురేందర్, రమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘ సభ్యులు

మేడిపల్లి, అక్టోబర్ 1: మండల కేంద్రంలోని పీఎన్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న రెడ్డీల ఆత్మీయ సమ్మేళనంలో రెడ్డీ కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో రెడ్డీల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు అన్‌రెడ్డి గంగారెడ్డి, దుంపాల మనోజ్‌రెడ్డి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

మేడిపల్లి, అక్టోబర్ 1: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్‌లో ఆదివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- మల్లాపూర్‌లో కోరుట్ల బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లతో కలిసి 650 మందికి గృహలక్ష్మి మంజూరుపత్రాల అందజేత
- యూసుఫ్‌నగర్‌లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ



మల్లాపూర్: గృహలక్ష్మి మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, పాల్గొన్న సంజయ్ కల్వకుంట్ల

మల్లాపూర్, అక్టోబర్ 1: సీఎం కేసీఆర్‌కు ప్రజల కష్టాలు తెలుసని, అందుకే గ్రామాల్లోని పేదవాళ్లను పెద్దవాళ్లుగా చేయడానికి దేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్నమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో 650 మంది గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గవ్యాప్తంగా అర్హులందరికీ వందశాతం ఇండ్లు మంజూరు చేస్తానని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం, సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మళ్లీ పసుపుబోర్డు ఏర్పాటు చేస్తానని ప్రకటించడం హాస్యాస్పదం అని, మరోసారి బీజేపీ నాయకులు రైతులను మభ్యపెట్టడానికే మరో నాటకం ఆడుతున్నారని విమర్శించారు. కేవలం ఎన్నికల వేళ పసుపు బోర్డును తెరపైకి తీసుకురావడం బీజేపీకి అలవాటైందని, రైతులు గమనించాలని కోరారు.

**నమో అంటే నమ్మించి మోసం చేయడమే : సంజయ్ కల్వకుంట్ల**

కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, నమో అంటే ప్రజలను మళ్లీ నమ్మించి మోసం చేయడమేనని విమర్శించారు. గతంలో పార్లమెంట్ పరిధిలోని ప్రజలను మోసం చేసి ఎంపీగా గెలుపొందిన అర్వింద్ పత్తా లేకుండా పోయారని మండిపడ్డారు. ఏ గ్రామానికైన వచ్చారా..? అభివృద్ధి చేశారా..? అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాల నాయకులు వచ్చి మాయ మాటలు చెబుతారని, ప్రజలకు ఏ ప్రభుత్వం..ఏమి చేసిందో స్పష్టంగా తెలుసని, రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఇక్కడ ఎంపీపీ కాటిపల్లి సరోజన, జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో జగదీశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, వైస్ ఎంపీపీ గౌరు నగేశ్, ఆర్బీఎస్ జిల్లా డైరెక్టర్ దేవ మల్లయ్య, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పాలనతోనే అభివృద్ధి**

కోరుట్ల రూరల్, అక్టోబర్ 1: బీఆర్ఎస్ పాలనతోనే గ్రామీణ రోడ్లు అభివృద్ధి చెందాయని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఆదివారం యూసుఫ్‌నగర్ నుంచి కల్లూర్ వరకు రూ.14 కోట్లతో చేపట్టనున్న రెండు వరుసల రహదారి, కల్లూరు నుంచి సాతారం వరకు రూ.70 లక్షలు నిధులతో సీసీ రోడ్డు , యూసుఫ్‌నగర్‌లో రూ.39 లక్షల నిధులతో అంతర్గత రహదారి, రూ. 20 లక్షలు వ్యయంతో చేపట్టనున్న ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన, శిలాఫలకాలను ఆవిష్కరించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణాలతో పాటు ప్రతి పల్లెకు రవాణా సౌకర్యాన్ని మెరుగు పర్చాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం రోడ్ల అభివృద్ధి కోసం నిధుల కేటాయింపులో అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో కోరుట్ల నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, సర్పంచులు గుగ్గిల్ల తుక్కారాంగౌడ్, పిడుగు రాధ, వనతడుపుల అంజయ్య, జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఎంపీటీసీలు చిట్టినేని లత, గుగ్గిల్ల ప్రియాంక, పీఏసీఎస్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న జడ్పీ ఉపాధ్యక్షుడు

మేడిపల్లి, అక్టోబర్ 1: మండల కేంద్రంతోపాటు కట్లకుంట, వల్లంపల్లి గ్రామాలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు రూ.2.24 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు కృషి చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వల్లంపల్లి సింగిల్ విండో సీఈవో తొర్తి గోపి, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు , ఉపాధ్యాయులు

కోరుట్ల రూరల్, అక్టోబర్ 1: వెంకటాపూర్ గ్రామశివారులోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ మేరకు ఆదర్శ విద్యాలయం 1992-93వ సంవత్సరంలో 5వ తరగతి చదివిన విద్యార్థులు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని 30 సంవత్సరాల తర్వాత జరుపుకొన్నారు. వారి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా ఆటపాటలతో గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, అక్టోబర్ 1: ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామివారి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి చేరుకున్న భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనర్సింహ స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని పట్టెనామాలు, కోరమీసాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

# మున్నూరు కాపు కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు సంఘ కార్యవర్గ సభ్యులు

పెగడపల్లి, అక్టోబర్ 1: వెంగళాయిపేటలో ఆదివారం మున్నూరు కాపు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా గురిజల భీమయ్య, ఉపాధ్యక్షుడిగా కటుకం మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా తోట మల్లయ్య, కోశాధికారిగా గురిజల రాజిరెడ్డి, సహాయ కార్యదర్శిగా బుద్దుల కరుణాకర్, సహాయ కోశాధికారిగా కుంచె రాజేందర్, రైటర్‌గా రాజుల సంతోష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కుంచె మహేందర్, పొర్తి పోచమల్లు, తోట రవి, జక్కుల లింగయ్య, గురిజల రాజు, తోట మల్లయ్య, గురిజల లింగయ్య, తోట రవి, పాదం రాజు, జైరాం రవి, గురిజల అంజయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ చిందం సులోచన-తిరుపతి, ఎంపీటీసీ కడారి సుప్రియ-తిరుపతి, బీఆర్ఎస్ యూత్ నాయకుడు గురిజల శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఆంజనేయస్వామి గర్భగుడి నిర్మాణం ప్రారంభం

పెగడపల్లి, అక్టోబర్ 1: ఏడుమోటలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయ గర్భగుడి పనులను గ్రామ మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఈరవేని రాజమల్లు ఆదివారం ప్రారంభించారు. గతంలో ఉన్న ఆలయాన్ని తొలగించి గ్రామస్తులు, దాతల సహకారంతో నూతనంగా ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు రాజమల్లు వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నగావత్ తిరుపతినాయక్, ఆలయ కమిటీ సభ్యులు తోట తిరుపతి, ఈరవేని నరేశ్, ఎడ్ల తిరుపతిరెడ్డి, చిలువేరి మోహన్, మంద లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు

మారుతీనగర్, అక్టోబర్ 1: పట్టణంలోని 7వ వార్డు పద్మశాలీ వాడకట్టు నూతన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షుడు పిన్నంశెట్టి గంగాధర్ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా సభ్యత్వం తీసుకున్న పలువురికి రసీదులను అందజేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.